కార్యకర్తల కృషి స్ఫూర్తిదాయకం

- బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..
- బీఆర్ఎస్ శ్రేణులను అభినందించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

అల్విన్‌కాలనీ డివిజన్ మహిళా నాయకురాళ్లతో కలిసి మాట్లాడుతున్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి, మే 17: ప్రజాసామ్యంలో బాధ్యతాయుతంగా ఓటు హక్కు వినియోగించుకోవడం అభినందనీయమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో శుక్రవారం కొండాపూర్ డివిజన్ బీఆర్ఎస్ శ్రేణు లు, అల్విన్‌కాలనీ డివిజన్ మహిళా నాయకురాళ్లు, ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే గాంధీ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుకోసం అహర్నిశలు శ్రమించిన నాయకులు, పార్టీ శ్రేణులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..రాజకీయపరంగా ఎన్నో పరిణామాలు చోటుచేసుకున్నా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అలుపెరగకుండా శ్రమించారన్నారు. కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యపర్చడంలో కార్యకర్తల కృషి స్ఫూర్తిదాయకమన్నారు. బూత్‌స్థాయి నేతలు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాళ్లు మంజుల, స్వప్న, బీజాన్‌బీ, సరస్వతి, రమాదేవి, చంద్రకళ, లక్ష్మమ్మ, లక్ష్మి, రాణి, నీలా, లావణ్య, నిర్మల, లత, భారతమ్మ, లలితమ్మ, చంద్రకళమ్మ, దుర్గాభవాని, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

కుమారుడితో సహా తల్లి అదృశ్యం

తల్లీకొడుకులు పావని, వెంకటేశ్(ఫైల్)

దుండిగల్, మే 17: ఆర్థిక ఇబ్బందుల కారణంగా కుటుంబంలో చోటుచేసుకున్న గొడవలతో ఓ వివాహిత తన కొడుకును వెంటతీసుకుని అదృశ్యమైంది. ఈ సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట్‌కు చెందిన భూపాల్, పావని (24) దంపతులు. వీరికి కొడుకు వెంకటేశ్(4),కూతురు(2)ఉన్నారు. భూపాల్ ప్రైవేట్ ఉద్యోగం చేస్తుండగా, పావని గృహిణి. గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందుల కారణంగా దంపతుల మధ్య గొడవలు చోటుచేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ఈనెల 15వ తేదీన పావని తన కొడుకు వెంకటేశ్‌ను తీసుకుని ఇంటి నుంచి వెళ్లిపోయింది. తన కోసం ఎక్కడా వెతకవద్దని, తన బతుకు తాను బతుకుతానంటూ ఓ ఉత్తరం రాసి పెట్టి వెళ్లి పోయినట్లు భూపాల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ల్యాప్‌టాప్ చూడొద్దన్నందుకు ఇంట్లో నుంచి వెళ్లినపోయిన బాలిక

దుండిగల్, మే 17: చదువుకోకుండా ల్యాప్‌టాప్ ఎందుకు చూస్తున్నావని మందలించినందుకు ఓ బాలిక ఇంట్లో నుంచి వెళ్లిపోయిన సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. ఏపీకి చెందిన రాజబాబు కుటుంబం కుత్బుల్లాపూర్ సర్కిల్, సుభాశ్‌నగర్ డివిజన్ పరిధిలోని సూరారం కాలనీ, సుందర్‌నగర్‌లో స్థిరపడింది. రాజబాబు సోదరుడి కూతురు ప్రతిభాభారతి(16) ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలు రాసింది. రెండు సబ్జెక్టుల్లో ఫెయిల్ కావడంతో త్వరలో జరుగనున్న అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నది. ఈ నేపథ్యంలో రెండు నెలలుగా ఇంట్లోనే ఉంటుంది. అయితే పరీక్షలకు సమయం దగ్గర పడుతున్న క్రమంలో శుక్రవారం సాయంత్రం ప్రతిభాభారతి ల్యాప్‌టాప్ చూస్తుండటంతో రాజబాబు కూతురు హావీలాభారతిని ఏం చూస్తున్నావంటూ మందలించింది. దీంతో మనస్థాపం చెందిన ప్రతిభాభారతి ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లింది. రాత్రి అవుతున్నా ఇంటికి రాకపోవడంతో ఆందోళనకు గురైన రాజబాబు కుటుంబసభ్యులు ప్రతిభాభారతి ఆచూకీ కోసం చుట్టుపక్కల ప్రాంతాలతోపాటు బంధువులు, స్నేహితుల ఇండ్లల్లో ఆరా తీశారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ఢీకొని మహిళ మృతి

కుత్బుల్లాపూర్, మే17: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొట్టిన ప్రమాదంలో ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకున్నది. ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా జుక్కల్‌పల్లి మండలంలోని అర్గుల్ గ్రామానికి చెందిన దేవుభాయ్(35) భర్త దేవదాస్‌ల దంపతులకు నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. బతుకుదెరువు కోసం గత కొన్నేండ్ల కిందట నగరానికి వలస వచ్చి దూలపల్లిలో ఉంటూ రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. కూలీకి వెళ్లిన దేవుభాయ్ కొంపల్లి బ్రిడ్జి సమీపంలో ఉన్న గుండ్లపోచంపల్లి వెళ్లే రైల్వేట్రాక్‌ను దాటుకొని కొంపల్లి బ్రిడ్జిపై ఆటో ఎక్కి దూలపల్లికి వస్తారు. దీనిలో భాగంగా శుక్రవారం దేవుభాయ్‌తోపాటు మరో మహిళతో కలిసి పనులు ముగించుకొని ఇంటికి వెళ్లే సమయంలో కొంపల్లి బ్రిడ్జి వద్ద రైల్వే ట్రాక్ దాటుతున్నారు. తనతో వచ్చిన మహిళ ముందుగా ట్రాక్ క్రాస్ చేసి వెళ్లగా.. అనంతరం దేవుభాయ్ ట్రాక్ దాటుతుండగా దేవగిరి ఎక్స్‌ప్రెస్ రైలు అతివేగంగా వచ్చి దేవుభాయ్‌ను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని గాంధీమార్చురీకి తరలించారు. బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మట్టి తరలిస్తున్న వాహనదారులకు జరిమానా

శామీర్‌పేట, మే 17 : మట్టిని తరలిస్తున్న రెండు వాహనాల యజమానులకు రెవెన్యూ అధికారులు జరిమానా విధించారు. మూడుచింతలపల్లి మండలంలో అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్న వాహనాలను రెవెన్యూ సిబ్బంది పట్టుకున్నారు. ఆ వాహనాల యజమానులకు అధికారులు జరిమానా విధించారు.

మార్కెట్‌లోకి స్విఫ్ట్ సరికొత్త మోడల్

మారుతి స్విఫ్ట్ కారులో సరికొత్త మోడల్‌ను మార్కెట్‌లోకి విడుదల చేసింది. శుక్రవారం కొండాపూర్‌లోని జెమ్ మోటర్స్‌లో సినీనటి కావ్య కళ్యాణ్‌రామ్, మారుతి సుజుకీ ఇండియా రీజినల్ మేనేజర్ బిక్రమ్ సతాపతి, జెమ్ మోటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ రాజు యాదవ్‌ల చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా కారు వివరాలను వెల్లడిస్తూ... స్విఫ్ట్ సరికొత్త మోడల్ ఆకట్టుకునేలా ఉందని, 6 ఎయిర్‌బ్యాగ్‌లతో సేఫ్టీలోనే అద్భుతంగా ఉందన్నారు. మైలేజ్ పరంగా మ్యానువల్ ట్రాన్స్‌మిషన్‌లో 24.కేఎంపీఎల్, ఏఎంటీలో 25.75 కేఎంపీఎల్‌తో సరికొత్త రికార్డును సృష్టిస్తుందన్నారు. అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన కారు 6 సింగిల్ టోన్, 3 డ్యూయెల్ టోన్ రంగులలో 9 వేరియెంట్లలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. పెట్రోల్ వర్షన్‌లో అందుబాటులో ఉన్న ఈ కారు ప్రారంభ ధర 6,49,000లుగా ఉందన్నారు. *– కొండాపూర్, మే 17*

ఆరోగ్యకరమైన ఆహారంతో రక్తపోటు నియంత్రణ

డాక్టర్ వై.లతాదేవి



కేపీహెచ్‌బీకాలనీ 4వ ఫేజ్ బస్తీ దవాఖానలో అవగాహన కల్పిస్తున్న డాక్టర్ లతాదేవి

కేపీహెచ్‌బీ కాలనీ, మే 17 : అధిక రక్తపోటుతో గుండె సంబంధిత(హార్ట్‌ఎటాక్) వ్యాధులు వస్తాయని, నిత్యం శారీరక శ్రమ, ఆరోగ్యకమైన ఆహారం, చెడు వ్యసనాలకు దూరంగా ఉండటం వల్ల అధిక రక్తపోటును నియంత్రించవచ్చని బస్తీ దవాఖాన డాక్టర్ వై.లతాదేవి అన్నారు. శుక్రవారం 'వరల్డ్ హైపర్‌టెన్షన్ డే' సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీ 4వ ఫేజ్‌లోని బస్తీ దవాఖానలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడతూ.. వంశపారం పర్యంగా, అతీగా ఆల్కాహాల్, శారీరక శ్రమ లేకపోవడం, ఊబకాయం, అనారోగ్యకరమైన ఆహారం తీసుకోవడం అధిక రక్తపోటుకు దారితీస్తుందన్నారు. రక్తపోటు సమస్యను ముందస్తుగా గుర్తించి సకాలంలో వైద్యసేవలు పొందాలని కోరారు. ప్రభుత్వ బస్తీ దవాఖానలో ఉచితంగా బీపీ, షుగర్, క్యాన్సర్‌కు సంబంధించిన పరీక్షలు చేయడం జరుగుతుందని, ప్రజలు ఈ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఆయుస్మాన్ భారత్ హెల్త్ స్కీమ్‌లో భాగంగా ఆభా ఐడీని క్రియేట్ చేసి కార్డును ఇవ్వడం జరుతుందని, ఈ కార్డుతో పలు వైద్య సేవలను పొందవచ్చన్నారు. టెలి కన్సల్టేషన్ సేవల్లో భాగంగా.. 14416 ఫోన్ నంబర్ ద్వారా సంప్రదిస్తే మానసికంగా ఇబ్బంది పడుతున్న వారికి ఉచితంగా సేవలు అందుతాయన్నారు. కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.

జీవీపీలను పూర్తిగా తొలిగించాలి

డీసీలు రమేశ్, కృష్ణయ్య

కేపీహెచ్‌బీ కాలనీ, మే 17 : కాలనీలు, బస్తీల్లో తరచుగా చెత్తవేసే ప్రాంతాలను(జీవీపీ–గార్బేజ్ వనరబుల్ పాయింట్స్) పూర్తిగా తొలిగించాలని జంట సర్కిళ్ల ఉప కమిషనర్లు రమేశ్, కృష్ణయ్య అన్నారు. శుక్రవారం కేపీహెచ్‌బీ కాలనీ 4వ ఫేజ్‌లోని మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌లో మూసాపేట, కూకట్‌పల్లి సర్కిళ్లకు చెందిన పారిశుధ్య, డీపీవో విభాగాలు, స్వచ్ఛ ఆటో డ్రైవర్లు, ఆర్‌పీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీలు మాట్లాడుతూ... జంట సర్కిళ్ల పరిధిలో వందశాతం స్వచ్ఛతను సాధించే దిశగా ముందుకు సాగాలని, కాలనీలు, బస్తీల్లో రోడ్లపై చెత్తచెదారం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ.. జంట సర్కిళ్లలో 203 జీవీపీలు ఉండగా.. ఇప్పటి వరకు 161 జీవీపీలను తొలగించామన్నారు. మూసాపేట సర్కిల్‌లో 17, కూకట్‌పల్లి సర్కిల్‌లో 19 కలుపుకుని.. జంట సర్కిళ్లలో మిగిలిన 34 జీవీపీలను యుద్ధప్రాతిపదికన తొలగించాలని ఆదేశించారు. ఎస్ఆర్‌పీలు, ఎస్ఎఫ్ఏలు, ఆర్‌పీలు, స్వచ్ఛ ఆటో డ్రైవర్లతో కూడిన ప్రత్యేక బృందాలు కాలనీలు, బస్తీల్లోని ఇంటింటికి తిరిగి.. స్వచ్ఛ ఆటోల్లో చెత్తను వేయనివారిని గుర్తించాలన్నారు. వాణిజ్య సముదాయాలు, హోటళ్లపై ప్రత్యేక దృష్టిని సారించాలన్నారు. బస్తీలు, కాలనీలోని ప్రతి ఇంటికి స్వచ్ఛ ఆటోలతో చెత్తను, వ్యర్థాలను ప్రతిరోజు సేకరించాలన్నారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలతో సమావేశాలు నిర్వహించాలని, హోటళ్లు, తోపుడు బండ్లపై చిరువ్యాపారాలు చేసేవారిని, వారాంతపు సంతలు నిర్వహిస్తున్న వారితో అవగాహన సమావేశాలు నిర్వహిస్తున్న చెత్తను, వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చూడాలని కోరారు. ఈ బృందాలు సమిష్టిగా పనిచేసి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎంహెచ్‌వోలు సాల్మాన్‌రాజ్, మమత, డీపీవో ఇంద్రసేనా, సీవోలు, ఎస్ఎస్‌లు, ఎస్ఆర్‌పీలు, ఎస్ఎఫ్ఏలు, ఆర్‌పీలు ఉన్నారు.

కేపీహెచ్‌బీ కాలనీలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న డీసీలు రమేశ్, కృష్ణయ్య

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 17: కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో శుక్రవారం కూరగాయల ధరలు (కేజీ–రూపాయలు) ఈ విధంగా ఉన్నాయి. టమాట 19, వంకాయ 23, బెండకాయ 35, పచ్చిమిర్చి 50, బజ్జి మిర్చి 40, కాకరకాయ 35, బీరకాయ 35, క్యాబేజి 18, ఫ్రెంచ్ బీన్స్ 95, క్యారెట్ 35, కాలీఫ్లవర్ 18, దొండ 33, చిక్కుడు 65, గోరుచిక్కుడు 40, బీట్‌రూట్ 19, క్యాప్సికం 45, ఆలుగడ్డ 28, కీరా 18, దోసకాయ 25, సొరకాయ11, పొట్లకాయ (1) 15, కందగడ్డ 70, ఉల్లిపొరక 55, ఉల్లిగడ్డ 22, మామిడికాయ(1) 10 నుంచి 15, అరటికాయ(1) 7 నుంచి 8, చామగడ్డ 45, ముల్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 35, గుమ్మడికాయ 35, నిమ్మకాయలు(12) 65 నుంచి 75, మునగకాయ(1)4నుంచి 5, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు(200 గ్రా.)40 ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

శ్రీవారికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు

తిరుమల తిరుపతి వేంకటేశ్వరస్వామి దేవాలయం, కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దేవాలయాల్లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్‌కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం ఉదయం వేంకటేశ్వరస్వామి దేవాలయంలో అభిషేక దర్శనం, కాణిపాకం ఆలయంలో ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. స్వామివార్లకు ప్రత్యేక పూజలతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, నేతలు జేడిపల్లి రాజేశ్వర్‌రావు, నాయినేని తులసీరావు, రవిరాజు, మామిడాల రవీందర్‌రెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు. *– కేపీహెచ్‌బీ కాలనీ, మే 17*

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కొండాపూర్, మే 17: కొత్తగూడ సబ్‌స్టేషన్‌లోని ఫీడర్ల మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు కొండాపూర్ ఏఈ రాజశేఖర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్ల మరమ్మతుల కారణంగా ఉదయం 7 నుంచి 7:30గంటల వరకు సైబర్ హిల్స్, పీజేఆర్ నగర్, రోలింగ్‌హిల్స్ విల్లాస్, రాజీవ్ నగర్, అంజయ్యనగర్ పరిసరాల్లో, ఉదయం 7:30 నుంచి 8 గంటల వరకు ఖానామెట్, ఓయూ కాలనీ, రాఘవేంద్రకాలనీ బీ, సీ బ్లాక్‌లు, హైటెక్స్ రోడ్డులో, 8:30 నుంచి 9గంటల వరకు శ్రీరామ్‌నగర్ సీ బ్లాక్, కళాజ్యోతి, మజీద్‌బండ, సీఎంసీ లేఅవుట్, హనుమాన్‌నగర్, ఇజ్జత్‌నగర్, జేవీజీ హిల్స్ పరిసరాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు తెలిపారు.

తారానగర్ సబ్‌స్టేషన్ పరిధిలో...

ఫీడర్ల మరమ్మతుల కారణంగా తారానగర్ సబ్‌స్టేషన్‌లోని పలు ప్రాంతాల్లో శనివారం ఉదయం 6 నుంచి 6:30 గంటల వరకు బాపునగర్,ఆదర్శ్‌నగర్, ఓల్డ్‌ముంబై హైవే, డోయెన్స్ ఏరియాల్లో, ఉదయం 6:30 నుంచి 7 గంటల వరకు హుడా ట్రేడ్ సెంటర్, వెంకట్‌రెడ్డి కాలనీ, రైల్ విహర్ కాలనీ, ఓల్డ్ లింగంపల్లి రైల్వే స్టేషన్ పరిసరాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏఈ సుమన్ తెలిపారు.

హఫీజ్‌పేట్ సబ్‌స్టేషన్ పరిధిలో...

హఫీజ్‌పేట్ సబ్‌స్టేషన్‌లోని ఫీడర్ల మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏఈ రాజేందర్ తెలిపారు. ఉదయం 8 నుంచి 8:30 గంటల వరకు ప్రేమ్‌నగర్ వెనకాల, రోలింగ్, సీఎం తోట, 100 ఫీట్ రోడ్ ప్రాంతాల్లో, ఉదయం 8:30నుంచి 9 గంటల వరకు అల్విన్ కాలనీ, సప్తగిరి కాలనీ, బీహెచ్ఈఎల్ హెచ్ఐజీ, మైత్రీనగర్ ఫేజ్ 1, 2, 3లలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

మాదాపూర్ ఫీడర్ పరిధిలో..

మాదాపూర్, మే 17: మాదాపూర్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్‌ను తాత్కాలికంగా నిలిపి వేయనున్నట్లు ఎలక్ట్రికల్ ఏఈ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఇందులో భాగంగా 11 కేవీ అయ్యప్ప ఫీడర్ పరిధిలో చందానాయక్ తండా, అయ్యప్ప సొసైటీ స్విమ్మింగ్ పూల్, తాజా కిచెన్ వెకకాల వైపు, 11 కేవీ పర్వత్ నగర్ ఫీడర్ పరిధిలో పర్వత్‌నగర్ ప్రభుత్వ దవాఖానా, పర్వత్ నగర్ బొందల గడ్డ, రోడ్డు నం.10లోని వివేకనందనగర్ ప్రాంతాల్లో ఉదయం 6:30 నుంచి 7:30 గంటల వరకు, 11 కేవీ అల్లాపూర్ ఫీడర్ పరిధిలో హరిహర టెంపుల్ ఎదురుగా, గాయత్రినగర్ ఇండోర్ స్టేడియం, జ్యోతినగర్ సమీపంలో, శివ బస్తీ ప్రాంతాల్లో, 11 కేవీ హ్యుందాయ్ ఫీడర్ పరిధిలో జైన్‌శంకర్ కన్‌స్ట్రక్షన్, తపస్వి మోటార్స్, మెరిడియన్ స్కూల్ సమీపంలో ఉదయం 8 నుంచి 8:30 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని ఆయన తెలిపారు.

– మియాపూర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో తాత్కాలికంగా విద్యుత్‌కు అంతరాయం కలగనున్నట్లు ఎలక్ట్రికల్ ఏఈ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. 11 కేవీ వసంత సిటీ ఫీడర్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్‌నగర్, ఆదిత్యానగర్‌లో ఉదయం 6 నుంచి 6:30 గంటల వరకు, 11 కేవీ మాతృశ్రీనగర్ ఫీడర్ పరిధిలోని మాతృశ్రీనగర్ కాలనీలో ఉదయం 6:30 నుంచి 7గంటల వరకు, 11కేవీ ఆదిత్యానగర్ ఫీడర్ పరిధిలో ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్, గాలింగ్ నం.7 నుంచి 14 వరకు, కృష్ణ నగర్‌కాలనీ, సుభాష్‌చంద్రబోస్‌నగర్ ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి 9 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.

కేపీహెచ్‌బీ కాలనీలో...

కేపీహెచ్‌బీ కాలనీ, మే 17 : వసంతనగర్, బాలాజీనగర్, కూకట్‌పల్లి, భాగ్యనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో విద్యుత్ మరమ్మతు, చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈలు అల్లూరి సత్యవాణి , శంకర్‌నాయక్, చైతన్య, ఏడీఈ ప్రసాద్ తెలిపారు.

వసంతనగర్‌లో..: శనివారం ఉదయం 8 నుంచి 9గంటల వరకు గోకుల్‌ప్లాట్స్, వెంకటరమణ కాలనీ, వినాయకపార్క్, సాయిహిల్స్, కేపీహెచ్‌బీకాలనీ 9వ ఫేజ్, ప్రజయ్ మెగా పోలీస్ అపార్ట్‌మెంట్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి 10 గంటల వరకు కేపీహెచ్‌బీకాలనీ 6వ ఫేజ్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

బాలాజీనగర్‌లో.. శనివారం ఉదయం 7.30 నుంచి 8 గంటల వరకు సప్తర్‌నగర్, రాజీవ్‌గాంధీనగర్ పరిసర ప్రాంతాల్లో, 8 నుంచి 8.30 గంటల వరకు కూకట్‌పల్లి సాగర్ హోటల్, హబీబ్‌నగర్, ఆంజనేయనగర్ 1,2, 3వ రోడ్లలో విద్యుత్ ఉండదన్నారు.

కూకట్‌పల్లి పరిధిలో... శనివారం ఉదయం 6.30 నుంచి 7.30 గంటల వరకు వివేకానందనగర్ కాంప్లెక్స్ రోడ్డు, ప్లాట్ నం.863 పరిసర ప్రాంతాల్లో, 7.30 నుంచి 8 గంటల వరకు సంగీత్‌నగర్, దయార్‌గూడ పరిసర ప్రాంతాల్లో, 8 నుంచి 8.30 గంటల వరకు వడ్డేపల్లి హౌజ్, వివేకనందనగర్ కాలనీల్లో, 8.30 నుంచి 9 గంటల వరకు కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయం పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

భాగ్యనగర్ పరిధిలో..: శనివారం ఉదయం 6 నుంచి 6.30 గంటల వరకు ఎంఎన్ఆర్ పాఠశాల, తులసీనగర్ కమ్యూనిటీహాల్ లైన్, శ్రీనివాస్‌నగర్ కాలనీల్లో, 7 నుంచి 7.30 గంటల వరకు అడ్డగుట్ట రోడ్డు నంబర్ 6, ఐసీఐసీఐ బ్యాంక్ పరిసరాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

అల్లాపూర్‌లో..

అల్లాపూర్, మే 17: అల్లాపూర్ డివిజన్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్ తెలిపారు.11/33కేవీ ఫీడర్ పరిధిలో పర్వత్‌నగర్ ఆటోస్టాండ్, పర్వత్‌గవర్నమెంట్ హాస్పిటల్, వివేకానందనగర్ ఉదయం6.30 నుంచి 7 గంటల వరకు విద్యుత్ నిలిపివేయనున్నారు. అల్లాపూర్ ఫీడర్ 11కేవీ జ్యోతినగర్, గాయత్రినగర్ హరిహర దేవస్థానం, ఇండోర్‌స్టేడియం, శివ బస్తి, తులసినగర్ ప్రాంతాల్లో 8నుంచి 8.30 వరకు విద్యుత్ ఉండదని తెలిపారు.

కుత్బుల్లాపూలో...

కుత్బుల్లాపూర్, మే17: గాజులరామారం సబ్‌స్టేషన్ పరిధి 11కేవీ మెటుకానిగూడ ఫీడర్ పరిధిలో మరమ్మత్తులతో శనివారం ఉదయం 8.30నుంచి 9గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుదని ఏఈ చైతన్యభార్గవ్ తెలిపారు. శ్రీవెన్ ఎంక్లేవ్, ఒక్షిత్ ఎంక్లేవ్, వెనూస్ ఎంక్లేవ్, దేవభూమినగర్, ఆదర్శనగర్, మెటుకానీగూడ, పెద్దమ్మనగర్, క్రిష్ణమహాలక్ష్మినగర్, శారదకాలనీ, ఎలిజెన్సీ అపార్ట్‌మెంట్, చిత్తారమ్మ దేవాలయం వెనకాల వీధుల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు.

డ్రైనేజీ, వరదనీటి ముంపు సమస్యలు పరిష్కరించాలి

కేపీహెచ్‌బీ కాలనీలో డ్రైనేజీ, వరదనీటి ముంపు సమస్యలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు

కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 17 : వసంతనగర్, భగత్‌సింగ్ కాలనీ ఫేజ్–2లో నెలకొన్న డ్రైనేజీ, వర్షంనీటి ముంపు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు కోరారు. శుక్రవారం కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలో పలుచోట్ల వరదనీటి ముంపు, డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భగత్‌సింగ్‌నగర్ కాలనీ ఫేజ్–2 డ్రైనేజీ మురుగు పొంగిపొర్లి రోడ్లపైకి చేరుతుందని, దీనికి తోడు గురువారం కురిసిన భారీ వర్షానికి వరదనీరంతా రోడ్లపైకి చేరడంతో ఆ పరిసరాలన్ని అపరిశుభ్రంగా మారాయని, ఆ మార్గంలో రోడ్డుపై నడవాలంటే స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యలపై జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు తక్షణమే స్పందించి మరమ్మతు పనులు చేపట్టాలని, భవిష్యత్‌లో ఈ సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వసంతనగర్ కాలనీలో వర్షంనీటి కాల్వలో చెత్తాచెదారం చేరడంతో వరదనీటి ప్రవాహం సజావుగా సాగడంలేదని, కాలువలో వ్యర్థాలను తొలగించడంతోపాటు లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో వసంత నగర్ సొసైటీ అధ్యక్షుడు ఎర్రా నాగేశ్వర్ రావు, కాలనీ వాసులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణకు సమస్య వివరిస్తున్న మహిళ

దుండిగల్,మే 17: ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత, దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన ప్రజలు, యువకులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు శుక్రవారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో కృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి తమ, తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పలువురు సంక్షేమ సంఘం ప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

మైక్రో స్మాల్ ఇండస్ట్రియల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

బాలానగర్, మే 17: బాలానగర్ మైక్రో స్మాల్ ఇండస్ట్రియల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. శుక్రవారం బాలానగర్ డివిజన్ పరిధి సాయినగర్‌లోని సాయి నాగేంద్రాలయ ప్రాంగణంలో బాలానగర్ మైక్రో స్మాల్ ఇండస్ట్రియల్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముందుగా అసోసియేషన్ నియమావళి ప్రకారం పాత కమిటీ రెండేండ్లు పూర్తయినందున కమిటీని రద్దు చేయాలని కమిటీ సభ్యులు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా అంబటి సునీల్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా బీవీవీ బాలాజీ, కోశాధికారిగా భాస్కర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా రాధాకృష్ణ, సత్యనారాయణ, ఎన్వీ రత్నం, బత్తుల శ్రీనివాస్, మోతీలాల్, అమరేశ్వర్‌రావులను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు అంబటి సునీల్‌కుమార్ మాట్లాడుతూ.. సభ్యుల ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలను పరిగణలోకి తీసుకొని ముందస్తు కార్యాచరణ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కమిటీ సభ్యుల సూచనల మేరకు పూర్తిస్థాయి కమిటీని నియమించనున్నట్లు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న బాలానగర్ మైక్రో స్మాల్ ఇండస్ట్రియల్ అసోసియేషన్ అధ్యక్షుడు అంబటి సునీల్‌కుమార్

IN THE COURT THE FIRST JUNIOR CIVIL JUDGE. RANGA REDDY DISTRICT AT: KUKATPALLY
O.S.No.915 of 2023

Between:-
Sai Aravinda Seva Trust (Regd)In Sy.78, Hafeezpet village, Serilingampally Mandal, Hyderabad-072 rep. by its Chairman T.Prathap Reddy, S/o. Late T.Ramchandra Reddy, aged about 76 years, Occ:Business, R/o.H.No. 3-4-529/3, Narayanaguda, Hyderabad.....Plaintiff

AND

1.Sri. Sai Infra Developers rep. by its Managing Partner Mandava Shivaji, S/o. Mandava Rajeswara Rao, Aged about 59 years, Occ:Business, R/o: Plot No.165, Venkataramana Colony, Beside 9th Phase KPHB Kukatpally, Hyderabad-500 072
2.J.P. Infratech rep. by its Authorised Signatory N.Jayaprakash, S/o. N.Viswanadham, Aged about 46 years, Occ:Business, R/o. Office at 2-5-37, Katta Kinda Basti, Sikh village, Opp:Raja Rajeswari Gardens, Secunderabad.
3. Mr.Tirumala Reddy, S/o.not known to the Plaintiff Aged about 45 years. Occ:Business. R/o. B Block, Sainath Enclave (NRI Academy), Venkataramana Colony, Gokul Plots, Beside 9th Phase KPHB, Kukatpally, Hyderabad500 072.
4.Mr.M.Subrahmanyam, S/o. not known to the Plaintiff Aged about 40 years, Occ:Business,R/o.C-Block, Sainath Enclave (NRI Academy), Venkataramana Colony, Gokul Plots, Beside 9th Phase KPHB Kukatpally,Hyderabad-500 072. ***..Defendants***

Please take notice,
That the above Plaintiff have filed the above suit against the Defendants 1 to 4 Praying the Honourable Court
a)To grant mandatory injunction in favour of the Plaintiff and against the defendants I to 4 by directing them to hand over the 50% of the plaintiff share in the built of area as agreed by the defendants in the plaint schedule properties immediately,
b)To grant mesne profits in favour of the Plaintiff and against the defendants I to 4 to an amount of Rs. 15,000/- for each flat per month total 78 flats which comes Rs.11,70,000/- per month, from the date of suit till the date of realisation towards the damages for use and occupation of the same illegally which fell to the share of the Plaintiff,
c) And to award the costs of the suit.
That the defendants I and 2 were already set exparte on 19-2-2024 and publication was ordered against the defendants 3 and 4 as per orders in IA No.106 /2024 dated 27-3-2024, therefore the defendants 3 and 4 are hereby called upon to attend the Honourable Court on 11-6-2024 as the above suit is posted to 11-6-2024 for their appearance, otherwise the Honourable Court may be proceed to hear the above case in their absence.

SUIT SCHEDULE PROPERTY

All that the area of 6328 sq.yards i.e., A- Block, B-Block, C-Block, E-Block and F-1 and F-2 Block of Sainath Enclave in Survey No. 78, situated at Hafeezpet village. Serilingampally Mandal and Municipality, under GHMC(Serilingampally Circle, R.R.District, Telangana State (plaintiff's half share comes to 3184 Sq.yards) and bounded by; **North**:80"feet Road, **South**:30" Road, **East**: Housing Board Land, **West**: Neighbour's Land.
(By order of the Court)
N. BHASKARA RAO
G. KRISHNA MURTHY,*ADVOCATES,*
Counsel for the Plaintiff
Office: Flat No. 205, Plot No. 42, CSR **Estates,** Huda Complex, Saroornagar, Hyderabad - **500035-**
Cell: 9848257456, 984911 7426